సావిత్రీబాయి పూలే అందరికీ ఆదర్శం

- జిల్లా వ్యాప్తంగా పూలే జయంతి వేడుకలు

ఎదులాపురం :సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా అధికారి భగత్ సునీతా కుమారి

ఎదులాపురం, జనవరి 3 : సావిత్రీబాయి పూలేను అందరూ ఆదర్శంగా తీసుకొని విద్యావ్యాప్తికి పాటుపడాలని జిల్లా దళిత అభివృద్ధి శాఖ అధికారి భగత్ సునీతా కుమారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయిపూలే దంపతుల విగ్రహాలకు అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు అర్చన, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మాలీ మహా సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే, ప్రధాన కార్యదర్శి సాంబన్నషిండే, కోశాధికారి సతీశ్ గురునులే, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఉమేశ్‌రావు డొలే(న్యాయవాది), జిల్లా అధ్యక్షుడు వాడగురే విజయ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ..

జిల్లా సంక్షేమ కార్యాలయంలో టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్, ప్రధాన కార్యదర్శి జువాక నర్సింహులు, ప్రచార కార్యదర్శి తారా రవికుమార్, సభ్యులు పాల్గొన్నారు.

సఖీ కేంద్రం ఆధ్వర్యంలో..

న్యాక్ కేంద్రంలో సఖీ, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సఖీ కేంద్రం సేవలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ యశోద, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, న్యాక్ సిబ్బంది విక్టోరియా, మహిళలు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చిక్కాలదత్తు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భుక్తాపూర్ బుద్ధవిహార్‌లో..

భుక్తాపూర్‌లోని మహాప్రజ్ఞ బుద్ధవిహార్‌లో బుద్ధ విహార్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు గౌతమ బుద్ధుడు విగ్రహానికి, అంబేద్కర్, సావిత్రీబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భారతీయ బౌద్ధ మహాసభ ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్, కమిటీ అధ్యక్షుడు రత్నజాడే ఉదయ్ కుమార్, రమాబాయి అంబేద్కర్ మహిళా మండలాధ్యక్షురాలు పూజ, రాజు, విశాల్, చంద్రకళ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పునాది

తాంసి(తలమడుగు), జనవరి 3: సావిత్రిబాయి పూలే మహిళా సాధికారతకు పునాదులు వేశారని ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యూష అన్నారు. భరంపూర్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాంసి, జనవరి 3: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుదర్శన్ అధ్యాపకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో..

బోథ్, జనవరి 3: బోథ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో..

బోథ్, జనవరి 3: గుర్రాలతండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఉపాధ్యాయులు సవిత, సోనాల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సొన్న హరీశ్ పాల్గొన్నారు.

భీంపూర్, జనవరి 3: పిప్పల్‌కోటి పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ కళ్యాణి, ప్రధానోపాధ్యాయుడు శ్యాంసుందర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే

ఇంద్రవెల్లి, జనవరి 3: సావిత్రీబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరత్వాగ్ సందీప్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భీం ఆర్మీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ముకాడే ఉత్తమ్, కాంబ్లే అతీశ్‌కుమార్, సోన్‌కాంబ్లే జితేందర్, సోన్‌కాంబ్లే సూరజ్, విజయ్, గజానంద్, సంజీవ్, నవీన్, ప్రశాంత్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 3: సిరికొండలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలు రజిత, లక్ష్మిని విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సునీల్ పాల్గొన్నారు.

ఉట్నూర్, జనవరి 3: మండల కేంద్రంలోని కుమ్రం భీం ప్రాంగణంలోని గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో టీఎస్ఎస్‌వో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞాశీల్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుమలత, ఉట్నూర్ క్రికెట్ లీగ్ చైర్మన్ మహేశ్, నాయకులు రమేశ్, కొల్లూరి స్వామి, మహేందర్, భుజంగ్‌రావ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి సావిత్రీబాయి పూలే

ఉట్నూర్ రూరల్, జనవరి 3: కుల వివక్షతను వ్యతిరేకించి, అణగారిన వర్గాలకు చదువు చెప్పిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆదర్శమూర్తి సావిత్రీబాయి పూలే అని డిప్యూటీ తహసీల్దార్ భుజంగ్‌రావ్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నడ్డంగూడ గ్రామ పంచాయతీలో భీం ఆర్మీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజ్‌కుమార్, నాయకులు అబ్దుల్ ఖయ్యుమ్, మదన్‌రావ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ, జనవరి 3: మండల కేంద్రంలోని కేజీబీవీలో టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేజీబీవీ ఎస్‌వో మల్లిక, సీఆర్టీ మాయ, మండల సీనియర్ మహిళా ఉపాధ్యాయ కార్యకర్త వాణి, సిరికొండ మండల సీనియర్ ఉపాధ్యాయురాలు గంగామణిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు భూమన్న, ప్రధాన కార్యదర్శి ఎం శ్యాంసుందర్, కోశాధికారి విఠల్, మండల కార్యదర్శి జ్ఞానోబా, బాపురావ్, మండల కన్వీనర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్, జనవరి 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీకాంబ్లే, అధ్యాపకులు వెంకటరమణ, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: గురుకుల పాఠశాలలో ...

ఇచ్చోడ: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉట్నూర్ రూరల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

దిగుబడి ఆధారంగా రైతులకు పంట రుణాలు

- కలెక్టర్ రాహుల్‌రాజ్
- అధికారులతో సమావేశం

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 3 : పంటల దిగుబడి ఆధారంగా రైతులకు అందించే రుణాలపై చర్చించి రాష్ట్ర స్థాయి కమిటీకి సిఫార్సు చేస్తామని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వచ్చే ఆర్థిక సంవత్సరం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌పై అనుసరించాల్సిన అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయా, వరి, జొన్న వంటి వివిధ పంటల సాగుకు అయ్యే వ్యయాల దిగుబడి ఆధారంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల నుంచి పంట రుణాల మంజూరుకు ఆయా పంటల పరిమాణంపై చర్చించి రాష్ట్ర స్థాయి కమిటీకి సిఫార్సు చేస్తామని వివరించారు. సమావేశంలో సహకార బ్యాంకు సీఈవో శ్రీధర్ రెడ్డి, జిల్లాల సహకార శాఖ అధికారులు మోహన్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ డీడీఎంలు, రైతులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సమావేశానికి మాజీమంత్రి జోగు రామన్న, నాయకులు హాజరయ్యారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలి

జెండా ఊపుతున్న డీడీ దిలీప్‌కుమార్

ఉట్నూర్, జనవరి 3: ఉట్నూర్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలని ఐటీడీఏ గిరిజన ఉప సంచాలకుడు దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కుమ్రం భీం ప్రాంగణం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4 నుంచి 6 వరకు నిర్వహించే క్రీడల్లో ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని 250 మంది విద్యార్థులు 26 మంది అధికారులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారన్నారు. కబడ్డీ, ఖోఖో వాలీబాల్, అథ్లెటిక్స్, ఆర్చరీ, టెన్నికాయిట్, చెస్, క్యారమ్ క్రీడల్లో సత్తాచాటనున్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడాధికారి పార్థసారథి, ఏటీడీవో క్రాంతి, ప్రధానోపాధ్యాయుడు ఉత్తమ్, చందన్, కృష్ణారావు, ఉత్తమ్‌దాస్, ఏఎస్‌వోలు హేమంత్, గోపాల్, శ్రీనివాస్, రవీందర్, మధుసూదన్, విశ్వనాథ్, కోచ్‌లు సునంద్, శివకృష్ణ, లక్ష్మీరాం, సునీత, స్వప్న పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 3 : తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్, డీసీవో శ్రీనివాస్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని తెలిపారు.

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు అందజేయాలి

బోథ్, జనవరి 3: కౌలు రైతులకు మద్దతు ధర అందని ద్రాక్ష లాంటిదని, కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు అందజేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కౌలు రైతులతో కలిసి మార్కెట్ యార్డును సందర్శించారు. పత్తిని విక్రయిస్తున్న కౌలు రైతులతో కలిసి మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 27623 మంది కౌలు రైతులు ఉన్నారన్నారు. పత్తి రైతులకు క్వింటాల్‌కు బోనస్ రూ.2 వేలు ఇవ్వాలని, లేదా క్వింటాల్‌కు గిట్టుబాటు ధర రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు

నార్నూర్, జనవరి 3 : చిన్నారులు, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నారులకు వ్యాక్సిన్, గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శీల, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి కల్పించాలి

నార్నూర్, జనవరి 3 : జాబ్‌కార్డులు కలిగిన కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఎంపీపీ కనక మోతుబాయి అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 13వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. వారం రోజుల పాటు సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కనక మోతుబాయి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరవేవిధంగా ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. డీఆర్డీవో కిషన్ మాట్లాడుతూ 21జనవరి 2023 నుంచి 2 జనవరి 2024 వరకు చేసిన పనులపై తనిఖీ చేయడం జరిగిందని, రూ.8,06,853 ఖర్చు చేశారని తెలిపారు. వివిధ పనుల్లో అవకవతకలు జరగడంతో రూ.3,09,312 రికవరీ, రూ.25,392 జరిమానా విధించారు. ఉపాధి హామీ పనులు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఏపీడీ రాథోడ్ రవీందర్,ఎంపీడీవో కావల రమేశ్, వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, ఏపీవో రాథోడ్ సురేందర్, తనిఖీ బృందం సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ

ఉట్నూర్, జనవరి 3: మండల కేంద్రంలోని కుమ్రం భీం ప్రాంగణంలోని వికాసం ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు రాణి దుర్గావతి మహిళా ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు జంగుబాయి ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు గంగామణి, మెస్రం కమల, అనసూయ, రాంబాబు, ఆత్రం తులసీబాయి పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

బోథ్, జనవరి 3: క్రీడల్లో గెలుపోటములు సహజమని కట్ట భూమేశ్ అన్నారు. బుధవారం జీడిపల్లి మార్గంలోని లాల్ పించ్ మైదానంలలో లీగ్‌లో పోటీ పడుతున్న గోల్డెన్ ఈగల్స్ జట్టుకు టీషర్ట్స్ అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

పల్లకీ ఊరేగిస్తున్న భక్తులు

ఇచ్చోడ, జనవరి 3 : మండల కేంద్రంలో మూడు రోజుల నుంచి శ్రీ సంతోషిమాత బ్రహ్మోత్సవాలతో పాటు 20వ ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పల్లకీ ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అనురాజ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, యువసేన సంఘం సభ్యులు, ఎల్లయ్య కమిటీ సభ్యులు నిమ్మల మల్లేశ్వర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణానికి భూమి పూజ

నార్నూర్, జనవరి 3 : కొలాం గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తామని సర్పంచ్ రాథోడ్ విష్ణు, ఎంపీటీసీ జాదవ్ రేణుకాదిలీప్ అన్నారు. బుధవారం భీంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొలాంగూడలో గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలాంగూడకు ఐదు ఇళ్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏఈ రాథోడ్ సునీల్, టెక్నికల్ అసిస్టెంట్ సంజీవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

హోంగార్డు మారుతికి సన్మానం

జైనథ్(బేల), జనవరి 3: బేల మండలం భవానిగూడ గ్రామానికి చెందిన 1984 సంవత్సరంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గొడం మారుతి బుధవారం ఉద్యోగ విరమణ పొందాడు. బేల పోలీస్ స్టేషన్‌లో సీఐ కోల నరేశ్, ఎస్ఐలు రాధిక, పురుషోత్తం, పోలీస్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు గణపతి, లింగారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు కోవ రమేశ్, గిరిధర్, దామోదర్, రాజు, అడెల్లు, సలీమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

జైనథ్: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్, జనవరి 3: సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులు, నాయకులు ప్రజలతో మమేకమై పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవన్న, ఉప సర్పంచ్ రాకేశ్‌రెడ్డి, ఎంపీటీసీ సుదర్శన్, డీపీవో శ్రీనివాస్, ఎంపీడీవోగజానన్‌రావ్, నాయకులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్, జనవరి 3: ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవడానికి వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), జనవరి 3 : కజ్జర్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ వరకు ప్రతి ఒక్కరి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమోహన్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బోథ్, జనవరి 3 : బోథ్‌లో ప్రత్యేకాధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, సొకేరలో తహసీల్దార్ సుభాష్ చందర్, కౌఠ(బీ) ఎంపీవో జీవన్ రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, రాధిక, మీరాబాయి, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

భీంపూర్, జనవరి 3 : పిప్పల్‌కోటి, వడ్‌గాం, అర్లి(టీ) గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ హరీశ్ దరఖాస్తులలో పేర్కొన్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, ఎంపీవో వినోద్, ఎస్ఐ లాల్‌సింగ్‌నాయక్, వైద్య సిబ్బంది, సర్పంచ్‌లు కళ్యాణి, గొల్లి రమాబాయి , రేష్మా , పంచాయతీ కార్యదర్శులు నితిన్, సాయినందన, నాయకులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి, జనవరి 3: ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఏమాయికుంట, దేవాపూర్, వాల్గొండా, హీరాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ లఖన్‌సింగ్, ఎంపీవో సంతోష్‌కుమార్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, జనవరి 3: లక్కెట్టిపేట గ్రామ పంచాయతీలో ఎంపీడీవో తిరుమల ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంరావ్, నాయకులు అబ్దుల్ ఖయ్యుమ్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన మెస్రం వంశీయులు


ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కతో మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి, జనవరి 3 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌తో కలిసి బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో మెస్రం వంశీయులు మర్యాదపూర్వకంగా కలిశారు. నాగోబా జాతర నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని, నాగోబా జాతరకు రావాలని కోరారు. సానుకూలంగా స్పందించి నాగోబా జాతర నిర్వహణకు రూ.50లక్షలు విడుదల చేస్తామని తెలిపారు. ఫిబ్రవరిలో ప్రారంభం కానున్న నాగోబా జాతరకు వారు రానున్నట్లు తెలిపారు. ఇక్కడ మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, చిన్నుపటేల్, కోసేరావ్, జంగుపటేల్, శేఖర్‌బాబు, దాదారావ్, మనోహర్, దేవ్‌రావ్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, నాగోబా ఆలయ పూజారి షేకు, ఆనంద్‌రావ్, నాగ్‌నాథ్ ఉన్నారు.

కమిటీని రద్దు చేయాలి

ఎదులాపురం, జనవరి 3 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్‌గా ఇటీవల ఎన్నికైన కమిటీని రద్దు చేయాలని అడ్‌హక్ కమిటీకి తోటి కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అశోక్ బుద్ధ విహార్‌లో అడ్‌హక్ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమాలకు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా చేస్తున్న అధ్యక్షుడు భీంరావ్ వాగ్మారె, ప్రధానకార్యదర్శి దాదా సాహెబ్ జబాడే నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఈ నెల7వ తేదీన ఉదయం 11 గంటలకు అశోక్ బుద్ధ విహార్‌లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులపై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై వివరణ ఇవ్వడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అత్యవసర సమావేశంలో అడ్‌హక్ కమిటీ సభ్యులు దుర్గం శేఖర్, రఘునాథ్ పవార్, అనిల్ స్వాడే, దయానంద్‌కాంబ్లే, తుల్జాపూరే శోభ, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిక యూత్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

బోథ్, జనవరి 3: కుచులాపూర్ గ్రామంలో రెడ్డిక యూత్ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేతం సంతోష్, ఉపాధ్యక్షులుగా అల్లం మనోహర్, సూర్గుల పెద్ద చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా రాంచందర్, కోశాధికారిగా బీర్లబొంది భోజారెడ్డి, కోశాధికారిగా కిన్నెర్ల గంగారెడ్డి, సభ్యులుగా కొమ్ము చంద్రమోహన్, జ్ఞానేశ్వర్, గణేశ్, వినోద్, అరుణ్ రెడ్డి ఎన్నికయ్యారు.

వివేకానంద్ చౌక్ అభివృద్ధికి కృషి చేయాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న యువజన సంఘాల సభ్యులు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 3 : యువజన సంఘాల సభ్యులు బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ కమిషనర్ శైలజను వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని వివేకానంద్ చౌక్‌లో మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వినతిపత్రాలు అందజేశారు. వివేకానంద్ చౌక్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు శ్రీకాంత్, నిఖిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వ్యవసాయంతో పాటు చదువుపై దృష్టి సారించాలి

ఇంద్రవెల్లి, జనవరి 3: కొలాం ఆదివాసీ గిరిజనులు వ్యవసాయంతో పాటు చదువుపై దృష్టి సారించాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ గౌడ్ అన్నారు. బుధవారం పాటగూడ గ్రామాన్ని ఆయన సందర్శించారు. కొలాం ఆదివాసీ గిరిజనులను స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి జీవనోపాధిపై ఆరా తీశారు. గ్రామంలో ఉంటున్న కుటుంబాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలాం ఆదివాసీ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. వ్యవసాయంతో పాటు పిల్లలను పాఠశాలకు పంపించి చదువులపై దృష్టి సారించాలన్నారు. అడవులపై ఆధారపడకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందే అంశాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండ్ల లారీ బోల్తా.. ఎగబడిన జనం


నేరడిగొండ మండలం కుప్టి వద్ద ఓ పండ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న నారింజ పండ్ల లారీ బోల్తా పడడంతో, పండ్లన్నీ కిందపడ్డాయి. దీంతో స్థానికులు ఎగబడి పండ్లను ఎత్తుకెళ్లారు. సంచుల్లో నింపుకొని మరి తీసుకెళ్లారు. -నేరడిగొండ, జనవరి 3